క్లుప్తంగా

ఎల్‌ఓసీ అందజేత



ఎల్‌ఓసీ అందిస్తున్న రాజిరెడ్డి

కొల్చారం(నర్సాపూర్): మండలంలోని రంగంపేట గ్రామానికి చెందిన ఊరడి లక్ష్మీ కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతుంది. చికిత్స నిమిత్తం నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి ఆవుల రాజిరెడ్డి మంగళవారం నర్సాపూర్‌లోని క్యాంప్ ఆఫీసులో రూ.80వేల ఎల్‌ఓసీ చెక్కును బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

బీమా చెక్కు అందజేత



మృతుడి భార్యకు చెక్కు అందిస్తున్న అధికారులు

చిలప్‌చెడ్(నర్సాపూర్): శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ మెదక్ శాఖ బీమా పాలసీ చేసి, ప్రమాదవశాత్తు మృతి చెందిన రామరాయని మహిపాల్‌రెడ్డి కుటుంబానికి బీమా చెక్కు అందజేశామని హైదరాబాద్ జోన్ డీజీఎం నరేందర్ అన్నారు. మంగళవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలోని చండూర్ గ్రామానికి చెందిన రామరాయని మహిపాల్‌రెడ్డి శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్‌లో పాలసీ చేసిన మూడు నెలలలోపు మృతి చెందాడు. ఆయన చేసిన పాలసీగానూ అతని భార్య స్వప్నకు రూ. 5.20 లక్షల చెక్కు అందజేశామని, మరో 15 ఏళ్ల వరకు నెలకు 2.250 పెన్షన్ చెల్లిస్తామంటూ హామీ పత్రం అందజేశారు. కార్యక్రమంలో అర్‌ఎం విజయ్, మేనేజర్ విమలదేవి, ఏఎస్‌ఐ మిస్బావుద్దీన్, కార్యదర్శి జితేందర్, నాయకులు కిషన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

తైబజార్ వేలం



వేలంపాట నిర్వహిస్తున్న కార్యదర్శి

వెల్దుర్తి(తూప్రాన్): వెల్దుర్తి పంచాయతీ కార్యాలయంలో మంగళవారం 2024–25 సంవత్సరానికి పది నెలలకు తైబజార్ వేలంపాట నిర్వహించారు. వేలంపాటలో వెల్దుర్తి పట్టణానికి చెందిన శేఖర్‌గౌడ్ అనే వ్యక్తి రూ.7,85,500 లక్షలకు దక్కించుకున్నారు. గతేడాదితో పోలిస్తే ఈ ఏడు పంచాయతీకి ఆదాయం రూ. 35 వేలు అదనంగా వచ్చింది. వేలంపాట ద్వారా వచ్చిన ఆదాయాన్ని పంచాయతీ అభివృద్ధికి వినియోగించనున్నట్లు పంచాయతీ కార్యదర్శి బలరాంరెడ్డి తెలిపారు.

సాగుచేసే వారికి పట్టాలు ఇప్పించండి



ఎమ్మెల్యేకు వినతిపత్రం అందిస్తున్న మాలల హక్కుల సాధన సమితి ప్రతినిధులు

నర్సాపూర్: జిల్లాలో ప్రభుత్వ భూములను సాగు చేసుకుంటున్న ఎస్సీ, ఎస్టీలకు ప్రభుత్వం ద్వారా పట్టాలు మంజూరు చేయించాలని మాలల హక్కుల సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు మైసయ్య నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతారెడ్డికి వినతిపత్రం అందజేశారు. మంగళవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీలకు ఆయా సంక్షేమ శాఖల నుంచి పూర్తి స్థాయి సబ్సిడీతో రుణాలు మంజూరు చేయించాలని కోరారు. ఎస్సీ, ఎస్టీలపై జరుగుతున్న దాడులను ఆపేందుకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో సాధన సమితి ప్రతినిధులు సర్వేష్, కృష్ణ, స్వామి ఉన్నారు.

అద్దెకు పీఏసీఎస్ భవనాలు



వెల్దుర్తిలో నిర్మించిన దుకాణ సముదాయాలు

వెల్దుర్తి(తూప్రాన్): వెల్దుర్తి, మాసాయిపేట మండల కేంద్రాల్లో నిర్మించిన పీఏసీఎస్ దుకాణ సముదాయాలు, గోదాం, ధర్మకాంట వేలంపాట ద్వారా అద్దెకు ఇస్తామని సొసైటీ సీఈఓ సిద్ధయ్య పేర్కొన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు ఈనెల 24న ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం 1 వరకు రూ.10వేలు ధరావత్ చెల్లించాల్సి ఉంటుందన్నారు. వేలంపాటలో అద్దెకు చేజిక్కించుకున్నవారు దుకాణాలకు రూ.50 వేలు, 1500 మెట్రిక్ టన్నుల గోదాంకు రూ.60వేలు, ధర్మకాంటకు రూ.1లక్ష అడ్వాన్స్ చెల్లించాల్సి ఉంటుందన్నారు.



వడియారం బడిబాట ర్యాలీలో జిల్లా స్త్రీ శిశు సంక్షేమ అధికారి బ్రహ్మాజీ



అల్లాదుర్గంలో..

ప్రభుత్వ పాఠశాలలో చేర్పించండి

జిల్లా స్త్రీ శిశు సంక్షేమ అధికారి బ్రహ్మాజీ

చేగుంట(తూప్రాన్): ఐదేళ్ల లోపు పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాల్లో, 5 ఏళ్లు దాటిన పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని జిల్లా స్త్రీ శిశు సంక్షేమ అధికారి బ్రహ్మాజీ అన్నారు. మండలంలోని వడియారం గ్రామంలో బడిబాటలో మంగళవారం జిల్లా స్త్రీ శిశు సంక్షేమ అధికారి హాజరయ్యారు. ఈ సందర్భంగా వడియారంలో ప్రాథమిక పాఠశాలతో పాటు అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించే పిల్లల తల్లిదండ్రులతో ఆయన మాట్లాడుతూ.. పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని అవగాహన కల్పించి బడిబాట ర్యాలీలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ చిన్నారెడ్డి, హెచ్‌ఎంలు సురేశ్, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ శైనీసువర్ణ, అంగన్‌వాడీ కార్యకర్తలు, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

అల్లాదుర్గంలో ..

అల్లాదుర్గం(మెదక్): మండల కేంద్రంలో బడిబాట ర్యాలీ నిర్వహించారు. బడి బయట ఉన్న విద్యార్థులకు గుర్తించేందుకు ఎస్సీ, బీసీ కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ శంకర్ మాట్లాడుతూ.. బడీడు పిల్లలను బడి చేర్పించాలన్నారు. విద్యార్థులను పనిలో పెట్టుకుంటే చట్టం ప్రకారం కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి కరుణ, హెచ్‌ఎంలు రవికుమార్, ధనుంజయ్య, ఏపీఎం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో పల్లె నిద్ర

నిజాంపేట(మెదక్): మండల పరిధిలోని పలు గ్రామాల్లో సోమవారం రాత్రి ప్రత్యేకాధికారుల ఆధ్వర్యంలో పల్లెనిద్ర నిర్వహించారు. ఈ మేరకు చల్మెడ గ్రామంలో సోమవారం రాత్రి గ్రామ ప్రత్యేక అధికారి ఎంపీడీఓ రాజిరెడ్డి పల్లెనిద్ర నిర్వహించారు. మంగళవారం ఎంపీడీఓ రాజిరెడ్డితో పాటు జిల్లా పరిషత్ ఉన్నత, ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎంలు యాదగిరి, శ్రీనివాస్ ప్రతీ ఇంటిని సందర్శించి ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ ఎంపీటీసీ బాల్‌రెడ్డి, తాజా మాజీ సర్పంచ్ నర్సింహరెడ్డి, పంచాయతీ కార్యదర్శి వెంకట నరసింహరెడ్డి, తాజా మాజీ ఉపసర్పంచ్ రమేశ్, పాఠశాలల ఉపాధ్యా యులు, అంగన్‌వాడీ టీచర్లు, స్వయం సహాయక సంఘాల సభ్యులు పాల్గొన్నారు. అలాగే కల్వకుంట గ్రామంలో ప్రత్యేకాధికారి, ఆర్‌డబ్ల్యూస్ అధికారి భిక్షపతి ఆధ్వర్యంలో బడిబాట నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



శివ్వంపేటలో వివరాలు సేకరిస్తున్న తహసీల్దార్



చల్మెడలో అధికారుల పల్లె నిద్ర

నార్సింగిలో..

చిన్నశంకరంపేట(మెదక్): నార్సింగి జెడ్పీపాఠశాలలో పల్లెనిద్ర చేసిన అధికారులు ఉదయం గ్రామంలో బడిబాట నిర్వహించారు. బడిబాట స్పెషల్ ఆఫీసర్ ఎంపీఓ నరేష్, నార్సింగి జెడ్పీపాఠశాల హెచ్‌ఎం మురళిమోహన్, ఎంఎస్‌ఓ రామకృష్ణ పాల్గొన్నారు. చిన్నశంకరంపేట మండలంలోని అంబాజీపేట గ్రామంలో ఎంపీడీఓ దామోదర్ ఆధ్వర్యంలో బడిబాట నిర్వహించారు.

దేవులపల్లిలో..

కౌడిపల్లి(నర్సాపూర్): ప్రభుత్వ పాఠశాలలోనే పిల్లలను చేర్పించాలని అధికారులు విద్యార్థుల తల్లిదండ్రులకు సూచించారు. పల్లెనిద్ర అనంతరం దేవులపల్లిలో తహసీల్దార్ ఆంజనేయులు, కొట్టాలలో ఎంపీడీఓ శ్రీనివాస్, రాజిపేటలో పీఆర్‌డిప్యూటీ ఈఈ అమరేశ్వర్ వివిధ గ్రామాల్లో అధికారులు బడిబాట నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలో అనుభవం ఉన్న ఉపాధ్యాయులు నాణ్యమైన విద్య బోధన చేస్తున్నారని చెప్పారు.

చిలప్‌చెడ్(నర్సాపూర్): ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని ఎంపీడీఓ ఆనంద్, మండల వ్యవసాయాధికారి బాల్‌రెడ్డి అన్నారు. మండలంలోని గ్రామాల్లో బడిబాట నిర్వహించారు. కార్యక్రమంలో అధికారులు, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

శివ్వంపేటలో..

శివ్వంపేట(నర్సాపూర్): గ్రామాల్లో ప్రత్యేక అధికారులు పల్లెనిద్ర నిర్వహించారు. అనంతరం గ్రామాల్లో బడిబాట ర్యాలీ చేపట్టారు. మండలంలో తహసీల్దార్ శ్రీనివాస్‌చారి పర్యటించి సమస్యలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో వివిధ శాఖల సిబ్బంది ఉన్నారు.

పెద్దశంకరంపేట(మెదక్): పేటలో తహసీల్దార్ గ్రేస్‌బాయి ఆధ్వర్యంలో బడిబాట ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో నోడల్ అధికారి వెంకటేశం, ఇన్‌చార్జి ఎంపీఓ వెంకటరాములు, హెచ్‌ఎంలు రామచంద్రాచారి, మారుతి, విఠల్, రామకృష్ణాగౌడ్, సిద్ధిరాములు, సుధీర్, చంద్రశేఖర్, అంగన్‌వాడీ టీచర్లు సరళ, స్వరూప తదితరులున్నారు.

బడీడు పిల్లలను బడిలో చేర్చాలి

తహసీల్దార్ కృష్ణ

టేక్మాల్(మెదక్): గ్రామాల్లోని ప్రజలు బడీడు పిల్లలను బడిలో చేర్చాలని తహసీల్దార్ కృష్ణ అన్నారు. మంగళవారం టేక్మాల్ మండలంలోని బొడ్మట్‌పల్లి గ్రామంలో బడిబాటలో భాగంగా ఇంటింట సర్వే నిర్వహించారు. ప్రతీ ఒక్కరిని ప్రభుత్వ పాఠశాలల్లో చదివించాలని సూచించారు. ప్రభుత్వ పథకాలను ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇందులో పాఠశాల హెచ్‌ఎంలు సుజాత, సాజిద్‌పాషా, ఉపాధ్యాయులు పరశురామ్, కల్యాణి, రాణి, పంచాయతీ కార్యదర్శి మౌనిక, అంగన్‌వాడీ టీచర్లు లక్ష్మీ, దీపిక తదితరులు ఉన్నారు.



ఇంటింట సర్వే నిర్వహిస్తున్న హెచ్‌ఎంలు



పెద్దశంకరంపేటలో..



చిలప్‌చెడ్(నర్సాపూర్): అజ్జమర్రిలో..



కౌడిపల్లి(నర్సాపూర్): దేవులపల్లిలో..

తాగునీటి కోసం రోడ్డెక్కిన మహిళలు



చిన్నశంకరంపేటలో మెదక్ రోడ్డుపై ఖాళీ బిందెలతో నిరసన చేస్తున్న మహిళలు

చిన్నశంకరంపేట(మెదక్): తాగునీటి కోసం ఖాళీ బిందెలతో మహిళలు రాస్తారోకో చేసిన సంఘటన చిన్నశంకరంపేటలో మంగళవారం ఉదయం చోటు చేసుకుంది. మండల కేంద్రంలోని గాంధీనగర్ వాసులకు నాలుగు రోజులుగా తాగునీటి సరఫరా నిలిచిపోయింది. దీంతో అధికారులు స్పందించడంలేదని మెదక్ – చేగుంట ప్రధాన రహదారిపై ఖాళీ బిందెలతో మహిళలు రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మిషన్ భగీరథ నీటి సరఫరాలో తరుచు గ్రామ పంచాయతీ సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. తాగునీటి సమస్యను తీర్చే వరకు ఆందోళన విరమించేదిలేదని మహిళలు మొండికేశారు. ఈ విషయం తెలుసుకున్న గ్రామ ప్రత్యేక అధికారి, ఎంపీడీఓ దామోదర్ అక్కడికి చేరుకొని మహిళలను సముదాయించారు. ప్రస్తుతం ట్యాంకర్ ద్వారా నీటిసరఫరా చేస్తామని, ఇక ముందు ఇబ్బందులు తలెత్తకుండా సిబ్బందిపై చర్యలు చేపడుతామని హామీతో వారు తమ నిరసనను వీడారు.

విద్యా వలంటీర్లను రెన్యువల్ చేయాలి

చేగుంట(తూప్రాన్): విద్యా వలంటీర్లను రెన్యువల్ చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్‌కు మంగళవారం వినతిపత్రం అందించినట్లు తెలంగాణ విద్యా వలంటీర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు బాలసాయి హరిప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2019–20 విద్యా సంవత్సరంలో విద్యా వాలంటీర్లను నియమించి కోవిడ్ కారణంగా వారిని మధ్యలోనే తొలగించారు. దీంతో రెండేళ్లుగా నిరుద్యోగ వలంటీర్లు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రభుత్వం విద్యా వలంటీర్లను రెన్యూవల్ చేయాలని జిల్లా కలెక్టర్‌తో పాటు డీఈఓ కార్యాలయంలో వినతిపత్రం అందించినట్లు తెలిపారు.



కలెక్టర్‌కు వినతిపత్రం అందిస్తున్న బాలసాయి హరిప్రసాద్

సంక్షిప్త వార్తలు

◆ విగ్రహాలను పాత స్థలంలో పెట్టాలి



నర్సాపూర్: ప్రముఖుల విగ్రహాలను యథావిధిగా పాత స్థలంలో ఏర్పాటు చేయాలని మాలల హక్కుల సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు మైసయ్య అన్నారు. ఆయన మంగళవారం మాట్లాడుతూ... నర్సాపూర్‌లో రోడ్డు విస్తరణలో రోడ్డుపై ఉన్న అంబేడ్కర్, బాబు జగ్జీవన్‌రాం విగ్రహాలను తొలగించి, పిల్లల పార్కులో పెట్టారన్నారు. రోడ్డు పనులు పూర్తయినా వాటిని యథావిధిగా రోడ్డుపై ఏర్పాటు చేయకపోవడం విచారకరమని అన్నారు. ప్రజాగాయకుడు గద్దర్ విగ్రహాన్ని రోడ్డుపై ఏర్పాటు చేసేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు చొరవ తీసుకోవాలని అన్నారు. మాలల హక్కుల సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు మైసయ్యను సహస్ర చారిటబుల్ ట్రస్టు సేవారత్న అవార్డుకు ఎంపిక చేశారు. దీంతో మాలల హక్కుల సాధన సమితి రాష్ట్ర, జిల్లా ప్రతినిధులు స్వామి, సర్వేష్, కృష్ణ తదితరులు ఆయనకు మెమొంటోను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

◆ ఎంపీ రఘునందన్‌కు స్వాగతం

చేగుంట(తూప్రాన్): మెదక్ ఎంపీగా గెలిచి ఢిల్లీకి వెళ్లి మంగళవారం హైదరాబాద్ వస్తున్న రఘునందన్‌రావుకు స్వాగతం పలికేందుకు చేగుంట నుంచి బీజేపీ నాయకులు తరలి వెళ్లినట్లు మండలాధ్యక్షుడు భూపాల్ తెలిపారు. శంషాబాద్ వెళ్లిన వారిలో మండల ఉపాధ్యక్షుడు రమేశ్, నర్సింలు, భిక్షపతి, గోవింద్, దుబ్బాక సోషల్ మీడియా కన్వీనర్ అంజనేయులు తదితరులు ఉన్నారు.

◆ ఉరుములు.. మెరుపులతో భారీ వర్షం

చిన్నశంకరంపేట(మెదక్): మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. దీంతో రెండు గంటల పాటు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది.

◆ 'ఆ అధికారులపై చర్యలు తీసుకోవాలి'

బెజ్జంకి(సిద్దిపేట): సమయపాలన పాటించని అధికారులపై చర్యలు తీసుకోవాలని సీపీఐ మండల కార్యదర్శి బొనగిరి రూపేష్ డిమాండ్ చేశారు. బెజ్జంకి తహసీల్దార్ కార్యాలయం వద్ద మంగళవారం విలేకరులతో మాట్లాడారు. కార్యాలయానికి వినతి పత్రం ఇవ్వడానికి వస్తే సిబ్బంది లేరని ఆరోపించారు. అధికారులు ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు మహేందర్, మధు, మహేష్ పాల్గొన్నారు.

ఎల్లమ్మ ఆలయంలో పూజలు



ఎల్లమ్మ ఆలయంలో ఎమ్మెల్యే సునీతారెడ్డిని సన్మానిస్తున్న గౌడ సంఘం ప్రతినిధులు

నర్సాపూర్: నర్సాపూర్‌లోని ఎల్లమ్మ ఆలయ 13వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణ గౌడ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ప్రత్యేక పూజలు ప్రారంభమయ్యాయి. కాగా ఎమ్మెల్యే సునీతారెడ్డి, మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్, పలువురు బీఆర్‌ఎస్ నాయకులతో ఆలయంలో అమ్మవారికి పూజలు చేశారు. అనంతరం గౌడ సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో సంఘం ప్రతినిధులు బీఆర్‌ఎస్ నాయకులను శాలువాలతో సన్మానించారు. ఇదిలా ఉండగా మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు ఆంజనేయులుగౌడ్, నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి ఆవుల రాజిరెడ్డి ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం గౌడ సంఘం ప్రతినిధులు వారిని శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో పట్టణంలోని గౌడ సంఘం సభ్యులతో పాటు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని పూజలు చేశారు.

'ఆ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి'



ఎంహెచ్‌ఓకు వినతిపత్రం అందజేస్తున్న ఆశావర్కర్లు

కొల్చారం(నర్సాపూర్): తెలంగాణలో ఆశలకు ఎగ్జామ్స్ పెట్టే నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షురాలు నర్సమ్మ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఆశ డే సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎంహెచ్‌ఓ మోహన్‌కు సీఐటీయూ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తెలంగాణలో ఆశ వర్కర్లు గిరిజన ప్రాంతాల్లో గత 33 ఏళ్ల నుంచి పని చేస్తున్నారన్నారు. ప్రభుత్వం ఆశలకు ఎగ్జామ్ నిర్వహించడాన్ని వ్యతిరేకిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఆశ వర్కర్లు లక్ష్మి, గీత, సబిత, సంసీల, నాగమణి, చంద్రకళ, మాధవి, రమ్య పాల్గొన్నారు.

మెదక్ కలెక్టరేట్: ఆశ వర్కర్లకు ఎగ్జామ్స్ పెట్టే నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని ఆశ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షురాలు నర్సమ్మ అన్నారు. సీఐటీయూ ఆధ్వర్యంలో మెదక్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ పార్థసారధికి వినతి పత్రం అందజేశారు. కార్యకమంలో లక్ష్మి, గీత, స్వప్న, అనుసుజ, గంగా, మాధవి, మౌనిక, సావిత్రి పాల్గొన్నారు.

విద్యార్థులకు యూనిఫాం పంపిణీ



పెద్దశంకరంపేట(మెదక్): హెచ్‌ఎంలకు యూనిఫామ్స్ అందిస్తున్న ఐకేపీ సిబ్బంది



కౌడిపల్లి(నర్సాపూర్): భుజిరంపేటలో స్కూల్ యూనిఫాంలు పంపిణీ చేస్తున్న సిబ్బంది

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని భుజిరంపేటలో అధికారులు విద్యార్థులకు స్కూల్ యూనిఫాంలను పంపిణీ చేశారు. భుజిరంపేటతో పాటు వివిధ గ్రామాల్లోని ఐకేపీ మహిళా సంఘాల ఆధ్వర్యంలో యూనిఫాంలు కుట్టించారు. దీంతో మంగళవారం ఐకేపీ ఏపీఎం సంగమేశ్వర్, సీసీ నాగరాజు హెచ్‌ఎంలు మహపుజొద్దీన్, శంకర్‌లకు అందజేయగా భుజిరంపేట విద్యార్థులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు, పంచాయతీ కార్యదర్శి రాజిరెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

పెద్దశంకరంపేటలో..

పెద్దశంకరంపేట(మెదక్): మండలంలోని ఆయా పాఠశాలలకు చెందిన విద్యార్థులకు యూనిఫామ్స్‌లను హెచ్‌ఎంలకు మండల నోడల్ అధికారి వెంకటేశం, ఐకేపీ ఏపీఎం గోపాల్‌లు అందజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ఫౌజియాబేగం, ఎంఐఎస్ కో ఆర్డినేటర్ సంపత్, సీఏలు పాల్గొన్నారు.

గవ్వలపల్లిలో పాచిపోయిన బిర్యానీ

వినియోగదారుల ఆగ్రహం

చిన్నశంకరంపేట(మెదక్): వినియోగదారులకు పాచిపోయి దుర్వాసన వెదజల్లుతున్న బిర్యానీ పంపిణీ చేసిన సంఘటన మండలంలోని గవ్వలపల్లి చౌరాస్తలో చోటు చేసుకుంది. మంగళవారం మండలంలోని శాలిపేట గ్రామంలోని పోచమ్మ ఉత్సవాల్లో పూజలు నిర్వహిస్తున్న బైండ్లపూజారులకు గ్రామస్తులు బిర్యానీ ఆర్డర్ ఇచ్చారు. దీంతో గవ్వలపల్లిలోని హోటల్ వారు రాత్రి మిగిలిపోయిన బిర్యానీని పార్సిల్ చేసి పంపాడు. బైండ్ల పూజారులు, శాలిపేట గ్రామ యువకులు పార్సిల్ ఇప్పగానే దుర్వాసనతో పాచిపోయి ఉన్న బిర్యానిని చూసి ఆ హోటల్‌కు వెళ్లి ఆగ్రహం వ్యక్తం చేశారు. నాసిరకంతో పాటు పాచిపోయిన బిర్యాని అందించిన హోటల్ యజమానితో వాగ్వాదం పెట్టుకున్నారు. దీంతో బిర్యాని డబ్బులు వెనక్కు ఇచ్చిన హోటల్ యజమాని తప్పెంది అని ఒప్పుకున్నాడు. వినియోగదారులు మాట్లాడుతూ.. నాసిరకంతో పాటు పాచిపోయిన బిర్యానీని పంపిణీ చేస్తున్న హోటల్‌పై చర్యలు తీసుకోవాలని కోరారు.

రోడ్డుకు అడ్డంగా పడిన చెట్టు



రామాయంపేట(మెదక్): భారీ వర్షంతో పాటు ఈదురు గాలులతో మంగళవారం రామాయంపేట మండలంలోని ప్రగతి ధర్మారం నుంచి చేగుంట మండల కేంద్రానికి వెళ్లే దారికి అడ్డంగా చెట్టు పడిపోయింది. ఒక్కసారిగా ఈదురు గాలులతో పెద్ద వాగువద్ద రోడ్డుకు అడ్డంగా చెట్టు పడిపోయింది. దీంతో ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు.

పల్లె దవాఖానాకు తాళం



నిజాంపేటలో పల్లె దవాఖానాకు తాళం వేయడంతో రోడ్లపై నిలబడిన రోగులు

నిజాంపేట(మెదక్): మండల కేంద్రంలోని పల్లె దవాఖానకు ఆరు నెలలుగా అద్దె చెల్లించడంలేదని మంగళవారం ఇంటి యాజమాని తాళం వేశారు. నిజాంపేట మండల కేంద్రంలోని పల్లె దవాఖానాకు ఆరు నెలలుగా అద్దె చెల్లించకపోవడంతో ఇంటి యాజామాని ఇంటికి తాళం వేశారు. దీంతో బీపీ, షుగర్, దీర్ఘకాల వ్యాధిగ్రస్తులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అలాగే గర్భిణులకు వైద్యం అందించలేక రోడ్డుపై కూర్చొనే పరిస్థితి ఏర్పడిందని ఆశవర్కర్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆశవర్కర్లు మాట్లాడుతూ.. మండల కేంద్రంలో పల్లె దవాఖానాకు బిల్లులు చెల్లించకపోవడంతో ప్రారంభోత్సవానికి నోచుకోలేదు. భవనాన్ని నిర్మించిన కాంట్రాక్టర్‌కు బిల్లులు రాకపోవడంతో భవానానికి తాళం వేసినట్లు తెలిపారు. అద్దెలో కొనసాగుతున్న పల్లె దవాఖానాకు ఆరు నెలలుగా అద్దె చెల్లించకపోవడంతో రోగులు రోడ్డుపై నిలబడే పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రభుత్వం స్పందించి నూతన భవానాన్ని బిల్లు చెల్లించి భవన ప్రారంభోత్సవాన్ని చేయాలని తెలిపారు. అంతేకాకుండా అద్దెను చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బండారి లక్ష్మి, అనిత, కోమ్మట బాలమణి తదితరులు పాల్గొన్నారు.

శివ్వంపేటలో భారీ వర్షం

శివ్వంపేట(నర్సాపూర్): మండల కేంద్రమైన శివ్వంపేటలో మంగళవారం సాయంత్రం ఉరుములతో కూడిన భారీ వర్షం కురిసింది. గంట పాటు ఏకదాటిగా కురిసిన వర్షానికి విధులన్నీ జలమయం అయ్యాయి. పలు గ్రామాల్లో సైతం భారీ వర్షం కురిసింది. ఉరుముల వర్షంతో విద్యుత్ సరఫరాలో అంతరాయం నెలకొంది.



శివ్వంపేటలో కురుస్తున్న వర్షం